# COMMUNIST PARTY OF INDIA (MARXIST)
## Telangana State Committee

M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com


**ప్రచురణార్థం:** **తేది: 19.08.2022**

**కేంద్ర నిఘా సంస్థల దుర్వినియోగం**

**రాజకీయ ఎదుగుదల కోసం వాటిని వాడుకుంటున్న బీజేపీ**

**ప్రజల మధ్య మత విభజన సృష్టిస్తూ ముందుకు**

**మోడీ పాలనకు వ్యతిరేకంగా వామపక్ష, ప్రజాతంత్ర శక్తుల పోరాటం**

**– సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు ఎ.విజయరాఘవన్**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కేంద్ర నిఘా సంస్థలను దుర్వినియోగం చేస్తున్నదని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు ఎ. విజయరాఘవన్ విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ... కేంద్ర నిఘాసంస్థలను బీజేపీ రాజకీయంగా వాడుకుంటున్నదనీ, ప్రతిపక్షపార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఆ సంస్థలను ప్రయోగిస్తున్నదని తెలిపారు. ఈ సందర్భంగా ఢిల్లీ డిప్యూటీ సీఎం ఇంటిపై సీబీఐ దాడుల విషయాన్ని ప్రస్తావించారు. కేరళలోని ఎల్‌డీఎఫ్ ప్రభుత్వంపైనా డబ్బు, కేంద్ర సంస్థలను మోడీ సర్కారు ఉపయోగిస్తున్న తీరును వివరించారు. గత కేరళ ప్రభుత్వంలోని ఆర్థికశాఖ మంత్రిపైనా వాటిని ప్రయోగించారనీ, ఈ నేపథ్యంలో ఆయన హైకోర్టును ఆశ్రయించి తనపై పెట్టిన కేసులకు సంబంధించిన ఆధారాలను చూపాలని అడిగారని గుర్తుచేశారు. మరోవైపు నిత్యావసర సరుకులపైనా, ఆహార పదార్థాలపైనా జీఎస్టీ భారాలు మోపి సామాన్యులు కనీస అవసరాలు తీర్చుకోలేని పరిస్థితిని మోడీ ప్రభుత్వం కల్పించిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ల ఆదాయాలు పెంచేలా మోడీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని విమర్శించారు. అదే సమయంలో ప్రజల మధ్య మత విభజన సృష్టించి, విద్వేషపూరిత నినాదాలతో ముందుకు సాగుతున్నదని చెప్పారు. బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై వామపక్ష, ప్రజాతంత్ర శక్తులు పోరాటం చేస్తున్నాయని తెలిపారు. సీపీఐ(ఎం) రాష్ట్రకార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై వివరించారు. రాష్ట్ర కమిటీ సమావేశానికి ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అధ్యక్షత వహించారు.

**( జె బాబూరావు)**
ఆఫీసు కార్యదర్శి